మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన నిఘా

- మత్తు పదార్థాలను నిర్మూలించాలి
- మద్యం విక్రయ కేంద్రాల పరిసరాల్లో ఆరోగ్యకర వాతావరణం కల్పించాలి
- టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మన తెలంగాణ/మెదక్ ప్రతినిధి: గంజాయి వంటి మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తూ మత్తు పదార్థాలను నిర్మూలించుటకు తెలంగాణ ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎక్సైజ్ శాఖ పనితీరుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మత్తు పదార్థాలు పూర్తిగా నిర్మూలించాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై పాఠశాలలు, కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి నర్సింహారెడ్డి మాట్లాడుతూ... మెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు, 5 బార్లుకు 2024/2025 వ సంవత్సరానికి 574.08 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని, 2025 వ సంవత్సరానికి 410. 44 కోట్ల రూపాయలు ఆదాయం సమకూరిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాలపై కఠినంగా వ్యవహరిస్తామని, పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు నాగేశ్వర రావు, నరేందర్, సలాం ముస్తఫా, మాన్ సింగ్, రాజేష్, రామచందర్, ఖాజా అహమ్మద్, అరుణ, విజయ్ సిద్ధార్థ, హరీష్‌లు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై పోలీసు సిబ్బందికి ఎంఎస్ ఆఫీస్‌పై శిక్షణ

- అడిషనల్ ఎస్‌పీ చైతన్యరెడ్డి

మన తెలంగాణ/సంగారెడ్డి: ప్రస్తుత కాలంలో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరుగుతుండడంతో సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరుచోవాలని అడిషనల్ ఎస్‌పి చైతన్యరెడ్డి అన్నారు. మంగళవారం కంకోల్ వోక్సెన్ యూనివర్సిటీలో పోలీసు సిబ్బందికి ఎంఎస్ ఆఫీస్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్‌పి చైతన్యరెడ్డి మాట్లాడుతూ వృత్తిరీత్యా నైపుణ్యాన్ని పెంపొందించడానికి జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, స్టేషన్ రైటర్లు, సైబర్ వారియర్స్, టిక్ టీం సిబ్బందికి ఎంఎస్ ఆఫీస్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 180మంది సిబ్బందిని 3బ్యాచ్‌లుగా విభజించి ప్రతి బ్యాచ్‌కు 3రోజుల చొప్పున శిక్షణ అందిస్తున్నామన్నారు. కార్యాలయ పనితీరులో వేగం, ఖచ్చితత్వం, సమర్థత పెరగడానికి ఇలాంటి శిక్షణలు ఎంతో దోహదపడతాయన్నారు. రోజువారి విధుల్లో తరచుగా ఉపయోగించే ఎంఎస్ ఆఫీస్, ఎక్సెల్ వంటి సాఫ్ట్‌వేర్‌లలో మెళుకువలు నేర్చుకోవడానికి ఈ శిణ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమన్నారు. జిల్లా పోలీసు సిబ్బంది ఈ అవకాశాన్నీ వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వోక్సెన్ యూనివర్సిటి డీన్ దయ శంకర్, ప్రొఫెసర్‌లున్నారు.

పొలం గట్టు పైనుంచి పడి కౌలు రైతు మృతి

మన తెలంగాణ/వెల్దుర్తి: మండలంలోని శేరిలా గ్రామంలో సోమవారం రాత్రి గ్రామానికి చెందిన శంకూర్ శేకులు (35) గ్రామంలో వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో వర్షాకాలం ప్రారంభం కావడంతో వరి నారు వేసేందుకు ట్రాక్టర్ తో భూమిని చదును చేస్తున్నాడు. సోమవారం ట్రాక్టర్ లోకి డీజిల్ తెచ్చేందుకు వెళ్లి తీసుకెళ్తున్న సమయంలో గట్టు పైనుండి పొలంలోని బురదలో పడడంతో ఊపిరాడకపోవడంతో రైతు శేకులు అక్కడికక్కడే మృతి చెందాడు. ముతుడికి భార్య విజయ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు.

ఎన్‌హెచ్-44పై నిఘా మరింత పటిష్ఠం

- తూప్రాన్ టోల్‌గేట్ కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

మన తెలంగాణ/తూప్రాన్: మండల పరిధిలోని అల్లాపూర్ టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారి44పై భద్రతా పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ఐ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఉన్న కంట్రోల్ రూమ్‌ను ఆయన పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఎన్‌హెచ్44పై వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలను వెంటనే గుర్తించి సంబంధిత పోలీసు స్టేషన్లకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండేలా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌లో అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది తీసుకునే చర్యలు, సమాచార సేకరణ, స్థానిక పోలీసు స్టేషన్లతో సమన్వయం, స్పందించే విధానాన్ని అదనపు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు రహదారి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

106 కేసుల్లో నిందితుడి అరెస్ట్

- 22.5 తులాల బంగారం, 60 తులాల వెండి, నగదు స్వాధీనం

మన తెలంగాణ/గుమ్మడిదల/సంగారెడ్డి బ్యూరో: సంగారెడ్డి జిల్లా సీసీఎస్ పోలీసులు, గుమ్మడిదల పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో 106 కేసుల్లో నిందితుడైన ఇంటి దొంగ కోటపల్లి చంద్రి అలియాస్ శేఖర్‌ను అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 22.5 తులాల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండి ఆభరణాలు, రూ.25 వేల నగదును స్వాధీనం చేసుకుని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిందితుడు 2007 నుంచి హైదరాబాద్, సంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో వరుస ఇంటి దొంగతనాలకు పాల్పడుతూ 80 పాత, 26 కొత్త కేసుల్లో నిందితుడిగా ఉన్నాడన్నారు. గత ఎనిమిది నెలల్లోనే 26 చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని చెప్పారు. ఈ కేసును ఛేదించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు, జిన్నారం సీఐ, గుమ్మడిదల ఎస్ఐతో పాటు దర్యాప్తు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఖేడ్ ఎమ్మెల్యే

మన తెలంగాణ/నారాయణఖేడ్ టౌన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా స్వాలంబన సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం ఖేడ్‌లోని బాలసమాదానం కేంద్రంలో జిల్లా మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మిషన్ శక్తి .. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో మహిళల రక్షణ, విద్య మరియు వారి సాధికారత కోసం బేటి బచావో బేటి పడావో మరియు మిషన్ శక్తి పథకాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. మహిళలు కేవలం గృహిణులుగానే పరిమితం కాకుండా తమ చేతి వృత్తుల ద్వారా స్వయం ఉపాధి పొంది కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగా నిలవాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఇలాంటి ప్రోత్సహకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మున్సిపల్ పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా మహిళల సంక్షేమానికి వారి భద్రతకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత అదికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు మహేష్‌చౌహాన్, బి. రాజు, మాజీ ఎంపిటిసి పండరిరెడ్డి, రమేష్‌చౌహాన్, స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

'జనం మెచ్చిన నేత జగ్గారెడ్డి'

మన తెలంగాణ/సదాశివపేట: జనం మెచ్చిన నేత జగ్గారెడ్డి అని సిడిసి చైర్మన్ కంబాలపల్లి రాంరెడ్డి అన్నారు.మంగళవారం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి ఆయన పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శాలు వా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధిగా, ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడిగా జగ్గారెడ్డి నిలిచారని కొనియాడారు. ప్రతి కార్యకర్తను, నాయకున్ని కంటికి రెప్పలాగా కాపాడుకుంటారని చెప్పారు. జగ్గారెడ్డితో పాటు, ఆయన కూతురు జగ్గారెడ్డికి కూడా ఈ సందర్భంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మండలానికి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మన తెలంగాణ/మెదక్ ప్రతినిధి: కళాశాలలు, హాస్టళ్లు ప్రారంభమైన నేపథ్యంలో నూతనంగా చేరిన విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు స్నేహపూర్వకంగా, గౌరవప్రదంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. ర్యాగింగ్ అనేది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు ఎలాంటి అవకాశం లేకుండా యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కట్టుగా పనిచేయాలని తెలిపారు. నూతన విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం, అవమానించడం, శారీరక లేదా మానసిక వేధింపులకు పాల్పడడం వంటి చర్యలు చట్టరీత్యా కఠిన చర్యలకు దారితీస్తాయని హెచ్చరించారు. విద్యాసంస్థల యాజమాన్యాలు యాంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. హాస్టళ్లలో వార్డెన్లు ప్రత్యేక నిఘా ఉంచి విద్యార్థులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ర్యాగింగ్ దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించి, ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే కళాశాల యాజమాన్యానికి లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖ విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తుందని, ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. విద్యార్థులు ఎలాంటి సమస్య ఎదురైన నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి భద్రతకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

ప్రభుత్వ భూములకు సర్వే చేసి ఫెన్సింగ్ వేయాలి

- అక్రమంగా ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ హైమవతి

మన తెలంగాణ/సిద్దిపేట/కొండపాక/కొమురవెల్లి: ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా సర్వే నిర్వహించి హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తహసీల్దార్లను ఆదేశించారు. కొండపాక, చిన్నకోడూరు, కొమురవెల్లి మండలాల్లో ప్రభుత్వ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అన్ని మండలాల్లో ప్రభుత్వ భూముల రికార్డులను పరిశీలించి ఆక్రమణలపై పూర్తి సమాచారం సేకరించాలని సూచించారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు భూముల అవసరం ఉన్నందున ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.

అంతర్‌జిల్లా దొంగ అరెస్ట్.. రూ.7 లక్షల సొత్తు స్వాధీనం

మన తెలంగాణ/సిద్దిపేట క్రైమ్/కొండపాక: వరుస దొంగతనాలు, చైన్‌స్నాచింగ్ కేసుల్లో నిందితుడైన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఎల్లంపేటకు చెందిన కుంచం రాజు (45)ను సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.7 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సిద్దిపేట డివిజన్ ఏసీపీ ఎం. రవీందర్‌రెడ్డి తెలిపారు. దుద్దెడ టోల్‌గేట్ సమీపంలో మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడు లాక్కెళ్లిన కేసు దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. విచారణలో సిద్దిపేట, ముస్తాబాద్, జనగామ ప్రాంతాల్లో చైన్‌స్నాచింగ్, వాహన దొంగతనాలకు పాల్పడినట్లు నిందితుడు అంగీకరించినట్లు తెలిపారు. దొంగిలించిన బంగారు ఆభరణాలను పలు గోల్డ్ లోన్ సంస్థల్లో కుదువపెట్టి నగదు తీసుకున్నట్లు విచారణలో తేలిందన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించి జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన ఏసీపీ ర వీందర్‌రెడ్డి, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీబాబు, దర్యాప్తు బృందాన్ని పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ అభినందించారు. ప్రజలు అపరిచితులను నమ్మి వాహనాలపై ప్రయాణించవద్దని, ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

SBI
SME బల్కంపేట బ్రాంచ్,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాయల్ ఆర్కేడియా,
బల్కంపేట రోడ్డు, S.R. నగర్, హైదరాబాద్ - 500038
ఇ మెయిల్ ఐడి : sbi.63783@sbi.co.in

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద స్థిరాస్తి కొరకు

ఇందుమూలంగా తెలియజేయదమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బల్కంపేట బ్రాంచ్ (63783), హైదరాబాద్, వారి అర్హత అధికారి అయిన ఈ క్రింది సంతకమందారు తేదీ: 21.04.2026నా గల డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు: మెస్సర్స్ దివ్యశ్రీ ఆగ్రో ప్రైడర్స్ సహకార కార్యాలయం చిరునామా: ఇం.నెం.7-1-618/104, టి ఇన్, అరిహంత్ ఎన్‌క్లేవ్, అమీర్‌పేట్, హైదరాబాద్-500049. ప్రొపరైటర్లు సహకారి వారి భాగస్వాములు: 1) శ్రీ (లేట్) రామగిరి వెంకటేశ్వర్ రావు తండ్రి లింగారావు రామగిరి ఇం.నెం.1-74/2, కనగల్, తుర్కపల్లి, మారేపల్లి, నల్గొండ తెలంగాణ-508266. # ఇం.నెం.4-10-39, శ్రీ రామ్ నగర్ డిచిన రోడ్ నల్గొండ 508001. # ఫ్లాట్ నెం.502, 5వ అంతస్తు విజన్ ఎస్టేట్ హైట్స్, టిటి రెడ్డి గార్డెన్ సమీపంలో, లీలా కాలనీ, సేతి-1, కర్నూల్‌పూల్ 518 రంగారెడ్డి తెలంగాణ - 500079. 2) శ్రీ అప్పిడోజుల వసీర్ తండ్రి అప్పిడోజుల యాదగిరి ఎ. ఫ్లాట్ నెం 304, శ్రీ సాయి సదర్శన్ అపార్ట్‌మెంట్స్ మెదక్ తెలంగాణ-501510, బి. ఇం. నెం 2-40 లింగాపూర్ గ్రామం తొగుట, లింగాపూర్ తొగుట మండలం, సిద్దిపేట్ జిల్లా తెలంగాణ - 502278. 3) శ్రీ (లేట్) రామగిరి వెంకటేశ్వర్‌రావు తండ్రి లింగారావు రామగిరి యొక్క న్యాయవారసులు 1) శ్రీమతి. అరి లక్ష్మి (భార్య) ఇం.నెం.1-74/2, కనగల్, తుర్కపల్లి మారేపల్లి, నల్గొండ తెలంగాణ-508266. 2) పి అమాల (కుమార్తె) ఇం.నెం.1-74/2, కనగల్, తుర్కపల్లి మారేపల్లి, నల్గొండ తెలంగాణ-505510. 3) అరి మంజ్ ఇం.నెం.1-74/2, కనగల్, తుర్కపల్లి, మారేపల్లి, నల్గొండ తెలంగాణ-508266. రుణ ఖాతా నెం.: CC.A.C No.: 40905033190. రావలసిన బాకాయి మొత్తం 21.04.2026 నాటికి రూ. 4,52,82,163/- (రూపాయలు నాలుగు కోట్ల యాభై రెండు లక్షల ఎనభై రెండు వేల నూట అరవై మూడు మాత్రమే) సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు/హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకమందారు క్రింద తెలిపిన ఆస్తిని 07 జూలై, 2026న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రస్తుతించి రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బల్కంపేట బ్రాంచ్ (63783), వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం తేదీ: 21.04.2026 నాటికి రూ. 4,52,82,163/- (రూపాయలు నాలుగు కోట్ల యాభై రెండు లక్షల ఎనభై రెండు వేల నూట అరవై మూడు మాత్రమే) (ప్రస్తుత రావలసిన బకాయి మొత్తం రూ.4,65,45,000/- ప్లస్ భవిష్య వడ్డీ) ప్లస్ రాబోవు ఖర్చులు, క్రింద వర్ణించిన.
ఈ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ
రంగారెడ్డి జిల్లా, ఎల్.బి. నగర్ మున్సిపాలిటీ పరిధిలో నూరుల్‌నగర్ మండలం, నూరుల్‌నగర్ గ్రామం, చార్మినార్ కాలనీ, రాజరాజపురి కాలనీ వద్దగల బ్లాక్ నెం.13, వార్డు నెం.11, సర్వే నెం.7/ఎ లో 661 చ.గజాల లేదా 552.60 చ.మీ.ల విస్తీర్ణం (770 చ.గ.లలో) గల ఫ్లాట్ నెం.ఎఫ్ యొక్క భాగం & భూమి యొక్క భాగం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఇం.నెం.11-13-1348 & ఇం.నెం.11-13-1367/2. దక్షిణం: ఇం.నెం.11-13-1367/4. తూర్పు: 30' వెడల్పు రోడ్డు. పడమర: 30' వెడల్పు రోడ్డు.
ఎసెంబర్‌లో నూరుల్‌నగర్ వద్ద రిజిస్ట్రర్ చేయబడిన గిఫ్ట్ డీడ్ నం. 44/2022 తేది 04.01.2022 ప్రకారం శ్రీరామగిరి వెంకటేశ్వర్ రావు తండ్రి శ్రీ లింగారావు రామగిరికి చెందిన ఆస్తి.
తేదీ: 07.07.2026, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI
SME బల్కంపేట బ్రాంచ్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాయల్ ఆర్కేడియా,
బల్కంపేట రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500038. ఇమెయిల్: sbi.63783@sbi.co.in

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద స్థిరాస్తి కొరకు

ఇందుమూలంగా తెలియజేయదమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సర్వీస్ బ్రాంచ్ (16334), హైదరాబాద్, వారి అర్హత అధికారి అయిన ఈ క్రింది సంతకమందారు తేదీ : 16.04.2026 నాటి రోజున డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీత : మెస్సర్స్ నాకిరి హ్యాబిటాట్స్ లిమిటెడ్, ఇం.నెం.5-9-287, మొదటి అంతస్తు, రాకీ గాంధీ నగర్, సికీ కాలనీవద్ద, జిల్లా హైదరాబాద్, రాష్ట్రం: తెలంగాణ, ఇండియా పిన్: 500072. యూనిట్ చిరునామా : ఇం.నెం.5-9-287, మొదటి అంతస్తు, రాకీ గాంధీ నగర్, సికీ : కాలనీవద్ద, జిల్లా హైదరాబాద్, రాష్ట్రం: తెలంగాణ, ఇండియా పిన్: 500072. రుణగ్రహీత & హామీదారు : ప్రతినిధిగా యశమని శ్రీ నాకిరి నారాయణ కుమార్ రెడ్డి ఇం.నెం.4-82/2, ఫ్లాట్ నెం.331, బార్క నగర్, కీర్తిధారుల, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ. హామీదారు : శ్రీ నాకిరి సుధీర్ రెడ్డి తండ్రి నాకిరి మల్లా రెడ్డి, ఇం.నెం.4-82/2, ఫ్లాట్ నెం.331, బార్క నగర్, కీర్తిధారుల, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ. CC A.C. No: 41042956529,TL A.C No :40786958641, HL A.C.No:40031225782, Top Up A.C.No: 40031232711, Suraksha A.C.No: 40728617578 వారిని నోటీసులో తెలిపిన మొత్తం తేదీ : 15.04.2026 నాటికి రూ.4,32,09,713.60/- (రూపాయలు నాలుగు కోట్ల ముప్పై రెండు లక్షల తొమ్మిది వేల ఏడు వందల పదమూడు మరియు పైనుల అదనపు మాత్రమే) మరియు రాబోవు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
సదరు రుణగ్రహీత/ హామీదారు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకమందారు క్రింద తెలిపిన ఆస్తిని తేదీ 07 జూలై, 2026న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రస్తుతించి రుణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బల్కంపేట బ్రాంచ్ (63783) మరియు సర్వీస్ బ్రాంచ్ (16334) వారికి చెందవలసిన బకాయి మొత్తం తేదీ : 15.04.2026 నాటికి రూ.4,32,09,713.60/- (రూపాయలు నాలుగు కోట్ల ముప్పై రెండు లక్షల తొమ్మిది వేల ఏడు వందల పదమూడు మరియు పైనుల అదనపు మాత్రమే) (ప్రస్తుత రావలసిన బకాయి మొత్తం రూ.4,49,09,799.94 + భవిష్య వడ్డీ) ప్లస్ రాబోవు ఖర్చులు క్రింద వర్ణించిన.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనులో లభ్యత నెందు గల సమయమునకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్ (8) క్రింద నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలు దృష్టికి తేవడమైనది.

క్ర.సం.	వివరాలు
1	HVAC System (Granulation & Compression area, Packing Hall, Changing Room, AHU for powder blending & area, AHU for coating area, AHU for Blister packing, AHU for Syrup filling and sealing area
2	Modular Clean Room
3	HVAC
4	Mass Mixer
5	Multi Mill
6	Vibrating Sifter (2 nos)
7	Coating Pan
8	Coating Solution Tank
9	Double Cone Blender (2 nos)
10	Hand Filling Machine
11	Capsule Loader
12	Planetary Mixer
13	Semi-Automatic Lami
14	Tray Drier GMP Model 48
15	27 or 16 station GMP Model Punching Machine with 8 varieties of punch sets
16	Model HC-101
17	Model HC BL